ఆహార సలహా సంఘాల జాడేదీ.?

- పౌరసరఫరాల్లో పెరుగుతున్న అక్రమాలు
- యథేచ్ఛగా కల్తీ విక్రయాలు
- అధికారుల్లో కొరవడిన పర్యవేక్షణ

ప్రజాశక్తి-హిందూపురం (సత్యసాయి జిల్లా)

తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ సక్రమంగా అందించడంతో పాటు ఎక్కడా అక్రమాలు జరగరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేసింది. ఇవి ప్రతి నెల రేషన్ పంపిణీని పర్యవేక్షించాలి. అలాగే సమావేశాలు నిర్వహించి సలహాలు, సూచనలు చేయాలి. గత ప్రభుత్వం ఒక సారి సమావేశం ఏర్పాటు చేసి తూతూ మంత్రంగా ముగించింది. అసలు రెవెన్యూ అధికారులు ఈ సంఘాలను ఏర్పాటు చేశారా? అన్న అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వ హయాం నుంచి ఇప్పటి వరకు ఒక్క సమావేశం కుడా నిర్వహించ లేదు. దీంతో ఈ సంఘాలు కనుమరుగయ్యాయి. దీంతో రేషన్ పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మార్కెట్‌లో సరుకుల తూకాల్లో తేడాలు, హోటళ్లలో ఆహార పదార్థాల కల్తీ మయం, చౌకధరల దుకాణాల్లో సక్రమంగా కార్డుదారులకు అందని బియ్యం ఇలా ఒకటేమిటి అనేక రూపాల్లో వినియోగదారులు మోసపోతున్నారు.

ఆహార సలహా సంఘం పనితీరు

ఆహార సలహా సంఘానికి ఛైర్మన్‌గా మండల తహశీల్దార్ వ్యవహరిస్తారు. సభ్యులుగా ఎంపిపి, జడ్‌పిటిసి, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, వినియోగదారుల సంఘాలు, వివిధ పార్టీల ప్రతినిధులు ఉంటారు. ఆహార సలహా సంఘం ప్రతి మూడు నెలలకొకసారి సమావేశమై ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకుని అమలు చేయాలి. అయితే అధికారులు పట్టించుకోకుండా ఆహార సలహా సంఘాలను నిర్వీర్యం చేశారు.

రేషన్ సరుకుల్లోను కోత

గతంలో రేషన్ షాపుల్లో తెల్ల కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి బియ్యంతో పాటు కందిపప్పు, గోధుమలు, కారంపొడి, అయిల్, ఉప్పు, చింత పండు, కిరోసిన్, చక్కెర తదితర వస్తువులు పంపిణీ చేసేవారు. గత ప్రభుత్వం కార్డు దార్డుదారులకు కేవలం బియ్యం అప్పుడప్పుడు చక్కెర, బ్యాళ్లు మాత్రమే అందించారు. వీటిని సైతం పూర్తి స్థాయిలో అందించడం లేదు. రేషన్ సరుకుల పంపిణీలో కార్డుదారుల ఇబ్బందులను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదించాల్సిన ఆహార సలహా సంఘాల జాడ లేకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేసి అవి సక్రమంగా పని చేసే విధంగా చూడాల్సిన బాధ్యత వుంది.

అధిక ధరలకు విక్రయాలు

పలువురు వ్యాపారులు నిత్యావసర వస్తువులకు కృత్రిమకొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేసి నాసిరకం సరుకులు అంటగడుతున్నారన్న ఆరోపణలు ప్రజల్లో వినపడుతున్నాయి. ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా గోదాముల నుంచి రేషన్ షాపులకు సరఫరా అవుతున్న సరుకులలో తరుగు ఉంటుందని రేషన్ డీలర్లు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు వాపోతున్నారు. వీటి నియంత్రణకు జిల్లాలో ఎక్కడా ఆహార సలహా సంఘం కానరావడం లేదని ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

డీలర్ల చేతివాటం

పట్టణం, మండల వ్యాప్తంగా కొన్ని రేషన్ షాపుల డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ప్రభుత్వం అప్పుడప్పుడు చక్కెర, బ్యాళ్లు మాత్రమే కార్డుదారులకు అందిస్తుంటే దీనికి డీలర్లు వ్యాపారులతో కుమ్మక్కై వీటికి తోడు అదనంగా కొన్ని సరుకులు అంటగడుతున్నారు. అవి కూడా మార్కెట్ రేట్ ప్రకారమే అందిస్తుండడంతో కార్డుదారులు లబోదిబోమంటున్నారు.

కమల్ అద్వాన్ ఆస్పత్రిపై భీకర దాడులు

- భీతిల్లుతున్న పేషెంట్లు
- గాజా గజ గజ

గాజా : ఉత్తర గాజాలో పనిచేస్తున్న రెండు ఆస్పత్రుల్లో ఒకటైన కమల్ అద్వాన్ ఆస్పత్రి లక్ష్యంగా ఇజ్రాయిల్ భయంకరంగా దాడులు కొనసాగిస్తునే వుందని, అక్కడి పరిస్థితులు భయానకంగా వున్నాయని ఆ ఆస్పత్రి డైరెక్టర్ హుస్సేన్ అబూ సయాఫ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, ఇంక ఆలస్యం చేయకుండా వెంటనే అంతర్జాతీయ సమాజం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. ఆస్పత్రిలో పరిస్థితులు చాలా ప్రమాదకరంగా, భీతి గొలిపేలా వున్నాయని చెప్పారు. కాగా ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకోలేదంటూ ఇజ్రాయిల్ మిలటరీ ప్రతినిధి తిరస్కరించారు. ఆస్పత్రిపై దాడి జరిగినట్లే తెలియదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 91మంది రోగులు చికిత్స పొందుతున్నారని, సోమవారం ఇజ్రాయిల్ డ్రోన్‌లతో ఆస్పత్రిపై దాడి జరిగిందని సయాఫ్ చెప్పారు. ఆదివారం రాత్రంతా ఈ దాడులు కొనసాగాయన్నారు. ఐసియును, ప్రసూతి వార్డు, ఆపేషన్ థియటర్‌లను బుల్లెట్లు తాకాయని, దీంతో రోగుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని ఆయన చెప్పారు. జనరేటర్ కూడా దెబ్బతిందన్నారు. లోపల వున్న రోగులందరినీ చంపేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ దాడులు కొనసాగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

వణుకుతున్న ప్రజలు

శీతల గాలులు పాలస్తీనియన్లను గజ గజ వణికిస్తున్నాయి. గత 14 మాసాలుగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ సైనిక దాడుల్లో దాదాపు 20లక్షల మంది పాలస్తీనియన్లు నిర్వాసితులయ్యారు. వీరందరూ సరైన నివాసాలు లేక ఆరు బయట వుండాల్సిన పరిస్థితులు కూడా నెలకొన్నాయి. దీంతో గడ్డ కట్టించే శీతాకాలం నుండి వారికి రక్షణ కరువవుతోంది. కప్పుకోవడానికి దుప్పట్లు లేక, మంట వేసుకోవడానికి కర్రలు దొరక్క శిబిరాలు ఛిద్రమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిరుగుల బొంతలా వున్న తాత్కాలిక శిబిరాల్లో పిల్లలకు ఒంటినిండా కప్పడానికి తగినన్ని దుప్పట్లు లేక తల్లుల బాధ వర్ణనాతీతంగా వుందని సహాయ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తాయని, గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసినవుడల్లా భయపడుతున్నామన్నారు. ఐక్యరాజ్య సమితి ఇప్పటికే ఈ పరిస్థితులపై హెచ్చరికలు జారీ చేసింది. దాదాపు 9,45,000 మందికి శీతాకాలపు సరఫరాలు అవసరమని పేర్కొంది. కానీ ఇవేవీ గాజాలో అందుబాటులో లేవని చెప్పింది.

నాపరాతి పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువస్తాం

- మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి
- నాపరాతి కార్మికులు, గనుల యజమానుల దీక్షకు సంఘీభావం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

నాపరాతి గనుల యజమానులు, కార్మికుల సమస్యలు, ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, నాపరాతి పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. మైనింగ్ అధికారులు నాపరాళ్లపై విధించిన కన్సిడరేషన్ రుసుమును తొలగించాలని నాపరాతి కార్మికులు, గనుల యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు, ట్రాక్టర్, లారీ యజమానులు, డ్రైవర్లు కొలిమిగుండ్ల మండలం బందర్లపల్లి చెక్ పోస్ట్ వద గత ఐదు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష చేపడుతున్నారు. సోమవారం దీక్షా శిబిరాన్ని మంత్రి సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. రాయలసీమ మినరల్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ...వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల నేడు పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు గురవుతోందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో కూడా రాయిల్టీని, డిఎంఎఫ్‌ను పెంచితే నాడు పట్టుబట్టి ప్రభుత్వం వెనక్కి తగ్గే వరకు తామంతా పోరాటం చేసి విజయం సాధించామన్నారు. తాను ప్రతి అంశంలోనూ పేదలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గనుల యజమానులు కూడా ప్రభుత్వానికి సహకరించాలన్నారు. అలా కాకుండా నేడు గనుల యజమానులు రాయిల్టీ మూడు టన్నులకు తీసుకుని, దాదాపు ఎనిమిది టన్నుల వరకు అదనంగా తీసుకువెళ్లడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న విషయం గుర్తించాలన్నారు. గనుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, గనుల శాఖ మంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని, త్వరలో పరిష్కారం లభిస్తుందన్నారు.

FORM NO.14
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/183/2023 **13.12.2024**

Canara Bank, Governorpeta Branch, Vijayawada, Krishna District.
Versus
M/s V.S.U.G Biotics & others

To

(CD-1) M/s V.S.U.G Biotics, Rep. by its Managing partner Sri. Gone Venkata Subba Rao, D No. 23-3-21, Narravari Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District-520011.
(CD-2) Sri. Gone Venkata Subba Rao, S/o Sri. Narasaiah, D No. 23-3-21, Narravari Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District-520011.
(CD-3) Sri. Yajja Vara Suryanarayana, S/o Sri. Venkata Rama Rao, D No. 25-18-42, Sampath Nagar, Guntur District-522204.
(CD-4) Sri. Parasa Sujeev Kumar, S/o Sri. Sujan Raju, D No. 5-55-81, Flat No. 2, Rohini Homes Apartment, 4/18-1 Lain, Brodipet, Guntur District-522202.
(CD-5) Smt. Samudrala Vijaya Kumari, W/o Sri. Sujan Raju, D No. 5-55-81, Flat No. 2, Rohini Homes Apartment, 4/18-1 Lain, Brodipet, Guntur District-522202.

1) This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/60/2017** an amount of **Rs. 98,11,240/- (Rupees ninety eight lakhs eleven thousand two hundred and forty only)** along with pendentallite and future interest @ 9.60% p.a compounded with monthly rests from 09.01.2017 till realization / date of payment and the costs become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **27.01.2025** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal at Visakhapatnam on this day 13th December, 2024)
(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ కావేరి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిష్టర్డ్ ఆఫీస్: డోర్ నెం. 76-18-220, ప్లాట్ నెం. 220, ఐరన్ యార్డు, భవానిపురం,విజయవాడ-520012. యూనిట్ చిరునామా: సర్వే నెం. 562/2, ముప్పాల గ్రామం, ఇనుమెట్ల రోడ్, బొమ్మరాజుపల్లి దగ్గర, ఈపూరు మండలం, గుంటూరు **2) ఎర్రబోతుల నాగ శ్రీనివాసరెడ్డి, తండ్రి: వెంకటేశ్వర రెడ్డి,** మేనేజింగ్ డైరెక్టర్, ఇంటి చిరునామా: హెచ్‌నెం. యస్‌యఫ్-1, భారత్ భవన్, మల్లిఖార్జునపేట, గుంటూరు-522002. **3) ఎర్రబోతుల పద్మ, భర్త: నాగ శ్రీనివాసరెడ్డి,** డైరెక్టర్,ప్లాట్‌నెం. యస్‌యఫ్-1, భారత్ భవన్ అపార్ట్‌మెంట్, 5వ లైను, మల్లిఖార్జునపేట, అమరావతి రోడ్డు, గుంటూరు -522002. **4) ఎర్రబోతుల నాగ శంకర్‌రెడ్డి, తండ్రి: వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్,** ఇంటి చిరునామా డి.నెం. యస్‌యఫ్-1, భారత్ భవన్ అపార్ట్‌మెంట్, 5వ లైను మల్లిఖార్జునపేట, అమరావతి రోడ్, గుంటూరు-522002. **5) ఎర్రబోతుల నాగ రాజశేఖర్‌రెడ్డి, తండ్రి: ఎర్రబోతుల నాగశ్రీనివాసరెడ్డి డైరెక్టర్,** ఇంటి చిరునామా ప్లాట్ నెం. 220, ఐరన్ కాంప్లెక్స్, భవానిపురం, విజయవాడ-520012, **హామీదారులు: 1) కన్నెదారి కోటేశ్వరరావు, తండ్రి: కన్నెదారి యోగయ్య, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,** ఇంటి చిరునామాబార్ నెం. 3-91, పాటిమీద బజారు, వినుకొండ, గుంటూరు-522 647 **2) మొహమ్మద్ గౌస్ షేక్, తండ్రి: షేక్ సిలార్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,** డోర్ నెం. 6-4-112/ఎ, 4/4 లైను, అరండల్‌పేట, గుంటూరు, **8) తోట హర్షిణి, తండ్రి: ఫనికర్,** డోర్ నెం. 4-5-29/142, 2/2, విద్యానగర్, చంద్రమౌళినగర్, గుంటూరు. **9 ఆయేషా కుర్షిద్, భర్త : మొహమ్మద్ గౌస్ షేక్,** డోర్ నెం. 6-4-112/ఎ, 4/4 లైను, అరండల్‌పేట, గుంటూరు, **10) తోట ఫనికర్, తండ్రి: రత్తయ్య,** డోర్ నెం. 4-5-29/142, 2/2, విద్యానగర్, చంద్రమౌళినగర్, గుంటూరు.
విషయం : బ్యాంక్ వారికి మెస్సర్స్ కావేరి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2) క్రింద ది.05-04-2021** న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్ధేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్ధేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.25-06-2021 మరియు తేది.12-05-2022**న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6/ 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.
ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపుంచబడిన స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం.1 : గుంటూరు యస్ఆర్ఒ లో రిజిస్ట్రర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం.126/2002 (ప్రకారం) గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, చిన్న బజారు, స్టేడియం మెయిన్ రోడ్, టి.యస్.నెం.316, 332, 333, బ్లాక్ నెం.3, పాత వార్డు నెం.8, కొత్త వార్డు నెం.18, పాత డోరు నెం.18-4-17, కొత్త డోరు నెం.18-4-29 నందు **మెస్సర్స్ ఆయేషా కుర్షిద్, భర్త : మొహమ్మద్ గౌస్ కు చెందిన 141.40** చ.గజాల విస్తీర్ణముగల **అర్బన్ రెసిడెన్షియల్ భూమి అందులో అప్రూవ్డ్ ప్లాన్ లేకుండా నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్** ఇది **వాల్యువేషన్‌లోకి పరిగణించబడలేదు. ఆస్తికి హద్దులు : ఐటమ్1 : తూర్పు:** దస్తావేజు లోని ఐటమ్ నెం.2; **దక్షిణం:** ఇస్లామి జమాత్‌కు చెందిన ఆస్తి; **పడమర:** నజీర్ సేత్‌కు చెందిన ఆస్తి; **ఉత్తరం:** జిటి రోడ్డు. **ఐటమ్2 : తూర్పు:** అబ్దురహమాన్ సాహెబ్‌కు చెందిన ఆస్తి; **దక్షిణం:** ఇస్లామి జమాత్‌కు చెందిన ఆస్తి; **పడమర:** దస్తావేజు లోని ఐటమ్ నెం.1; **ఉత్తరం:** జిటి రోడ్డు.
ఆస్తి 2: గుంటూరు, అమరావతి రోడ్, భారత్‌పేట,5వ లైను, అలా హాస్పిటల్ దగ్గర, అసెస్‌మెంట్ నెం. 1021041097, బ్లాక్ నెం.15,ప్లాట్ నెం.18, కొరిటెపాడు డి.నెం. 176, డోర్ నెం.4-15-34 నందలి 383 చ.గ॥ల విస్తీర్ణంలోని **'భారత్ భవన్'** అపార్ట్‌మెంట్ 2వ అంతస్తులో అవిభాజిత మరియు అనిర్జేశిత వాటా అయిన 50 చ॥గ॥లలోని 1400 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల **అర్బన్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-1కు** సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** డొంక రోడ్డు, **దక్షిణం:** ఏపూరి సత్యనారాయణకు చెందిన ఆస్తి, **పడమర:** ఫ్లాట్ నెం. 15, **ఉత్తరం:** వేముల తిరుపతమ్మకు చెందిన ఆస్తి. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** మైదానంలోని ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** మైదానంలోని ఖాళీ ప్రదేశం, **పడమర:** ఉమ్మడి వరండా, ఉమ్మడి మెట్లు, ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్2కు మధ్య శూన్యాకాశము, **ఉత్తరం:** మైదానంలోని ఖాళీ ప్రదేశం.
ఆస్తి 3: గుంటూరు, వినుకొండ మునిసిపాలిటి, వినుకొండ టౌన్ డి.నెం.862/1, కుమ్మరి బజార్, పాత డోర్ నెం. 4-263, కొత్త డోర్ నెం. 4-186/3 నందలి **శ్రీ కన్నెదారి కోటేశ్వరరావు, తండ్రి: (లేటు) యోగయ్య** పేరుతో గల 231 చ॥గ॥లు విస్తీర్ణముగల నివాస భూమి అందులో 961 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల మొదటి అంతస్తు గల భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** కేశంశెట్టి వెంకట నారాయణకు చెందిన ఆస్తి. **పడమర:** షేక్ రెహమత్ బి కి చెందిన ఆస్తి. **ఉత్తరం:** రోడ్డు.
ఆస్తి 4: గుంటూరు, అమరావతి రోడ్, భారత్‌పేట,5వ లైను, అలా హాస్పిటల్ దగ్గర, అసెస్‌మెంట్ నెం. 1021041097, బ్లాక్ నెం.15, ప్లాట్ నెం.18, కొరిటెపాడు డి.నెం. 176, డోర్ నెం.4-15-34 నందలి **'భారత్ భవన్'** అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్ నందలి 660 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల **ఎర్రబోతుల నాగ శ్రీనివాసరెడ్డికి చెందిన అర్బన్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.1కు** సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** డొంక రోడ్, **దక్షిణం:** ఆస్తి ఏపూరి సత్యనారాయణకు చెందిన ఆస్తి, **పడమర:** దమ్ము లక్ష్మమ్మకు చెందిన ఫ్లాట్ నెం.15. **ఉత్తరం:** వేముల తిరుపతమ్మకు చెందిన ఆస్తి. **ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు:** డొంక రోడ్, **దక్షిణం:** కామన్ ఏరియా, **పడమర:** ఈడే ఆశాలతకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** ఉమ్మడి వరండా.
ఆస్తి నెం. 5 : గుంటూరు, ఈపూరు మండలం, ముప్పాళ్ళ, సంజీవిని ఆంజనేయస్వామి గుడి దగ్గర, బొమ్మరాజుపల్లె గ్రామం దగ్గర, ముప్పాళ్ళ గ్రామము, డి.నెం.562, 562-2 లోని పివిసి పైప్ తయారుచేయ సంస్థకు చెందిన ఎ.3.69 సెంట్ల విస్తీర్ణములోని ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ బిల్డింగ్స్ మరియు అందులోని జిఐ ఎసి షీట్ రూఫ్ ఇండస్ట్రియల్ బిల్డింగ్ నిర్మాణములకు సంబంధించిన ఆస్తి. **ఐటమ్ నెం.1 : (రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం. 688/2013 ప్రకారం ఎ.0.28 సెంట్ల విస్తీర్ణముగల స్థలమునకు హద్దులు : తూర్పు:** యర్రంశెట్టి శ్రీనివాసరావు కు చెందిన మిగిలిన ఆస్తి, **దక్షిణం:** యర్రంశెట్టి శ్రీనివాసరావు కు చెందిన మిగిలిన ఆస్తి. **పడమర:** సంస్థ ఆస్తి, **ఉత్తరం:** మల్లవరపు రామస్వామి మరియు ఇతరుల ఆస్తి.
ఐటమ్ నెం.2 : (రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం. 562/2013 ప్రకారం ఎ.0.10 సెంట్ల విస్తీర్ణముగల స్థలమునకు హద్దులు : తూర్పు: యర్రంశెట్టి మునెమ్మ, శ్రీను మరియు ఇతరుల యొక్క మిగలిన ఆస్తి, **దక్షిణం:** నాగిరెడికి చెందిన ఆస్తి, **పడమర:** యర్రబోతుల నాగ శ్రీనివాసరెడ్డికు చెందిన ఆస్తి, **ఉత్తరం:** వై. నాగశ్రీనివాస రెడ్డి మరియు ఇతరులు అమ్మిన య 2.41 సెంట్లు ఆస్తి.
ఐటెం నెం.3: (రిజష్టర్ సేల్‌డీడ్ నెం. 563/2013 ప్రకారం ఎ.2.41 సెంట్ల విస్తీర్ణముగల స్థలమునకు హద్దులు: తూర్పు: మల్లవరపు రామస్వామి మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** యజమాని నుండ్ వై. శ్రీనివాసరెడ్డి కొనుగోలుచేసిన ఆస్తి య. 1.00 సెంట్లు **పడమర:** వై. శ్రీనివాస నాగ శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** కావేరి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి వై. శ్రీనివాస నాగ శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి.
ఆస్తి నెం. 6 : గుంటూరు, ఈపూరు మండలం, ముప్పాళ్ళ, సంజీవిని ఆంజనేయస్వామి గుడి దగ్గర, బొమ్మరాజుపల్లె గ్రామం దగ్గర, ముప్పాళ్ళ గ్రామము, డి.నెం.562, 562-2 లోని కావేరి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ప్లాంట్ మరియు మిషనరీకి సంబంధించిన ఆస్తి.

స్థలం : విజయవాడ
తేది : 16-12-2024
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో అప్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ రామన్న ఎంటర్‌ప్రైజెస్, ప్రొ: నల్లపనేని శేషగిరిరావు, డి.నెం.6-64, గొర్లవారి పాలెం, గుంటూరు-522018. **2.నల్లపనేని శేషగిరిరావు (ప్రొప్రయిటర్),** తండ్రి: అమ్మయ్య, బొడ్డురాయి బజార్, గొర్లవారి పాలెం, పొన్నెకల్లు, గుంటూరు-522018. **3. నల్లపనేని సాంబశివరావు (హామీదారు),** తండ్రి: శేషగిరిరావు, హెచ్.నెం.6-10, సాయిబాబా గుడి దగ్గర, గొర్లవారి పాలెం, గుంటూరు-522018. **4. నల్లపనేని శేషగిరిరావు (హామీదారు),** తండ్రి: అమ్మయ్య, బొడ్డురాయి బజార్, గొర్లవారి పాలెం, పొన్నెకల్లు, గుంటూరు. **5. నల్లపనేని రామాంజనేయులు (హామీదారు),** తండ్రి: శేషగిరిరావు, హెచ్.నెం.6-10, గొర్లవారి పాలెం, గుంటూరు-522018. **6. కనకాల మహేష్ బాబు (హామీదారు),** తండ్రి: మాధవరావు, ఆరాఫ్ నల్లపనేని శేషయ్య, 1-56-1, వాటర్ ట్యాంక్ దగ్గర, కొత్తపాలెం, పొన్నెకల్లు, గుంటూరు-522018. **7. నల్లపనేని లక్ష్మి ప్రసన్న (హామీదారు),** తండ్రి: సాంబశివ రావు, హెచ్.నెం.6-10, సాయిబాబా గుడి దగ్గర, గొర్లవారి పాలెం, గుంటూరు-522018. **8. నల్లపనేని అప్పారావు (హామీదారు),** తండ్రి: వెంకటరావు, హెచ్.నెం. 6-44, సాయిబాబా గుడి దగ్గర, గొర్లవారి పాలెం, గుంటూరు-522018.
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ రమన్న ఎంటర్‌ప్రైజెస్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం వరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.11-05-2021** ద్వ